ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

గాయత్రి
# వార్తలు
జాతీయ తెలుగు దిన పత్రిక
Registered No : APTEL/25/A1201



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 28-8-2025 సంపుటి : 1 సంచిక :76 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

## రష్యా న్యూక్లియర్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ దాడి

ఉక్రెయిన్ తన 34వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంలోనే రష్యాపై దాడులకు దిగింది.



ఉక్రెయిన్ తన 34వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంలోనే రష్యాపై దాడులకు దిగింది. కుర్స్క్‌లోని అణు విద్యుత్ ప్లాంట్‌పై డ్రోన్ దాడులు చేసినట్లు రష్యా ఆరోపించింది. మిగతా 2లో

## ట్రంప్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోండి

అమెరికా, భారత్ మధ్య ప్రస్తుత పరిస్థితులపై అమెరికా రిపబ్లికన్ నిక్కీ హేలీ సంచలన వ్యాఖ్యలు చేశారు.



వాషింగ్టన్: అమెరికా, భారత్ మధ్య ప్రస్తుత పరిస్థితులపై అమెరికా రిపబ్లికన్ నిక్కీ హేలీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విషయం, మిగతా 2లో

## యూఎస్ ఒత్తిడికి తలొగ్గే ప్రసక్తే లేదు

ఇస్లామిక్ రిపబ్లిక్‌ను లొంగదీసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ అన్నారు.



ఇస్లామిక్ రిపబ్లిక్‌ను లొంగదీసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా మిగతా 2లో

## దమ్ముంటే దొంగ ఓట్లను బయటకు తీయాలి



- తెలంగాణ లోనూ దొంగ ఓట్లు ఉన్నాయని.. ఆ ఓట్లతోనే 8 మంది బీజేపీ ఎంపీలు గెలుపొందారని మహబూబ్‌నగర్ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధానికి తెర లేపాయి.
- అసలు దొంగ ఓట్లు లేకపోతే బండి సంజయ్ గెలిచేవారు కాదని, బీజేపీలా తాము దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగలేదని మహేశ్ కుమార్ గౌడ్ కామెంట్స్‌పై మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు.
- దొంగ ఓట్లపై కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

తెలంగాణ లోనూ దొంగ ఓట్లు ఉన్నాయని.. ఆ ఓట్లతోనే 8 మంది బీజేపీ ఎంపీలు గెలుపొందారని మిగతా 2లో

ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు

గురుకుల విద్యార్థులను ని అభినందించిన సీఎం చంద్రబాబు

ఐఐటీ, నిట్, నీట్ లలో విజేతలుగా నిలిచిన 55 మంది విద్యార్థులు

సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థులు

ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు

పేదరికం నుంచి వచ్చి ప్రతిభ చూపారంటూ సీఎం ప్రశంస

'స్త్రీ శక్తి' ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు.

ఉచిత బస్సులకు రెండు వైపులా బోర్డులు పెట్టాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

ఏపీ మహిళల్లో చైతన్యం ఎక్కువగా ఉంటుందని.. ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందుతారన్నారు.

## ఆర్టీసీ ఉచిత బస్సులకు త్వరలో

# లైవ్ ట్రాకింగ్

**విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు**

**సముద్రంలోకి భారీగా కృష్ణా వాటర్.. సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు**

**మహిళల సహకారంతోనే 'స్త్రీ శక్తి' పథకం విజయవంతమైంది**

**ఏపీ మహిళల్లో చైతన్యం ఎక్కువగా ఉంటుంది**

అమరావతి: 'స్త్రీ శక్తి' ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. సచివాలయంలో సోమవారం ఆయన ఆర్టీసీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళల సహకారంతోనే 'స్త్రీ శక్తి' పథకం విజయవంతమైందన్నారు. మిగతా 2లో



రాష్ట్రంలో 80శాతానికి పైగా రిజర్వాయర్లు నిండినట్లు సీఎంకు అధికారులు వివరించారు. కృష్ణా, గోదావరి, పెన్నా, వంశధార నదుల ద్వారా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 310 టీఎంసీలు వినియోగించినట్లు తెలిపారు. హంద్రీనీవా ద్వారా సీమ జిల్లాల ప్రాజెక్టులకు నీళ్లు తరలించినట్లు పేర్కొన్నారు.

## జగన్ పాలననే కాదు.. ఆర్థిక వ్యవస్థనూ కుప్పకూల్చారు



- జగన్ పరిపాలనను మాత్రమే కాకుండా ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయం, తయారీ, పర్యాటకం వంటి ఉప రంగాలను కూడా కుప్పకూల్చారని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు మండిపడ్డారు.
- దీంతో రాష్ట్రానికి, ప్రజలకు భారీ జరిమానా విధించినట్లయిందన్నారు
- నిరుద్యోగం పెరిగి, పేదల ఆదాయాలు తగ్గాయని వెల్లడించారు.

అమరావతి: జగన్ పరిపాలనను మాత్రమే కాకుండా ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయం, తయారీ, పర్యాటకం వంటి ఉప రంగాలను కూడా కుప్పకూల్చారని మిగతా 2లో

## చంద్రబాబులో భయం కొట్టొచ్చినట్టు కనిపించింది..

# ధైర్యం రావాలంటే ఇది చేయాలి

**పెద్దాపురం ప్రసంగంలో చంద్రబాబులో భయం కనిపించింది**

ధైర్యం కోసం భూతవైద్యుడిని సంప్రదించాలని వ్యంగ్యం

ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే కూటమి ఓడిపోతుందని వ్యాఖ్య

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు.



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. చంద్రబాబులో భయం మొదలైందని, ధైర్యం కోసం ఆయన ఓ భూతవైద్యుడిని సంప్రదిస్తే మిగతా 2లో

## ఒక్క విద్యార్థిపై పోలీస్ లాఠీ పడినా సమాజం ఊరుకోదు



ఒక్క విద్యార్థి మీద పోలీసుల లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు.

ఇందుకేనా విద్యాశాఖను, హెూం శాఖను మీ వద్ద పెట్టుకున్నదని అని ఫైర్ అయ్యారు.

ఒక్క విద్యార్థి మీద పోలీసుల లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు. ఇందుకేనా విద్యాశాఖను, హెూం శాఖను మిగతా 2లో

## అబద్ధాలు అతికినట్లు చెప్పడంలో

# అంబటికి ఆస్కార్ ఇవ్వొచ్చు

**కార్యకర్తలకు ఉన్న పరిజ్ఞానం కూడా ఆయనకు కొరవడింది"**

పోలవరంపై చర్చకు రావాలని అంబటి సవాల్ విసరడం సిగ్గుచేటన్న నిమ్మల

అబద్ధాలు చెప్పడంలో అంబటికి ఆస్కార్ ఇవ్వొచ్చని వ్యాఖ్య

మంత్రిగా పని చేసినా ప్రాజెక్టుపై అంబటికి అవగాహన లేదని విమర్శ



పాలకొల్లు: పోలవరం ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా అని వైకాపా నేత అంబటి రాంబాబు సవాల్ విసరడం సిగ్గుచేటని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో స్మార్ట్ రేషన్ కార్డులను మిగతా 2లో

## కూటమి ప్రభుత్వంపై విష ప్రచారమే వైకాపా పనిగా పెట్టుకుంది



- కూటమి ప్రభుత్వంపై విష ప్రచారమే వైకాపా పనిగా పెట్టుకుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజమెత్తారు.
- వైకాపా తప్పుడు ప్రచారాలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు.
- 'సూపర్ సిక్స్' అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. మిగతా 2లో

20 నెలల పాలనపై రేవంత్ రెడ్డి ప్రజాతీర్పు కోరాలి

కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, హైడ్రా ఆగడాలపై తీవ్ర విమర్శలు

కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధిని గుర్తు చేసిన కేటీఆర్

నాయకులు మోసం చేసినా కార్యకర్తలు పార్టీతోనే ఉన్నారని ప్రశంస

పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్లీ గెలవాలి

సీఎం రేవంత్‌రెడ్డికి ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?

20 నెలల్లోనే ప్రభుత్వం రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేసింది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు

## సుప్రీంకోర్టు తీర్పుతో వారిలో

# భయం మొదలైంది

**పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కేటీఆర్ సవాల్**

**పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలి**



గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు.

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. మిగతా 2లో

## విజయవాడలో ఇళ్ల కూల్చివేతకు యత్నం.. బాధితులకు అండగా వైఎస్సార్‌సీపీ



- నగరంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. 1995లో ఒక వ్యక్తి నుంచి 42 మంది ఫ్లాట్స్ కొనుగోలు చేశారు.
- 2000 సంవత్సరంలో ఇళ్లు నిర్మించుకుని ఆ కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నాయి.

విజయవాడ: నగరంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. 1995లో ఒక వ్యక్తి నుంచి 42 మంది ఫ్లాట్స్ కొనుగోలు చేశారు. 2000 సంవత్సరంలో ఇళ్లు నిర్మించుకుని మిగతా 2లో

## ప్రముఖ ఆర్యవైశ్య నేత ," డా . పాదర్తి నాగరాజు " వివాహ వేడుక సందర్భంగా



**కావలి: గాయత్రి వార్తలు**
కావలి స్థానిక శ్రీతిరుమల జనరల్ స్టోర్స్ వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుల్లో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి విచ్చేసి పాదర్తి నాగరాజు చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. విచ్చేసిన ఎమ్మెల్యే ని పాదర్తి సోదరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు ,ఆర్యవైశ్య నేతలు,సేవన్ లయన్స్ సభ్యులు నాగరాజు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జలదంకి మండలం అన్నవరం క్వారీలో ఏర్పాటుచేసిన

**కావలి : గాయత్రి వార్తలు**
వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు.. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆ గణనాథుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు..



## శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల ఉచిత పంపిణీ.



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
వినాయక చవితి సందర్భంగా శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలలో ఒకటైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా, గత 11 సంవత్సరాలుగా శ్రీకాళహస్తిలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తూ పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.అలాగే భక్తులందరూ మట్టి గణపతి ప్రతిమలను పూజించి, పర్యావరణాన్ని కాపాడే దిశగా అడుగులు వేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని, రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి దిశగా దూసుకుపోతుంది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా, జనసేన పార్టీ తరపున ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి,నాయకులు కుమార్,మాధవ మహేష్, గరికపాటి చంద్రశేఖర్, విజయ్, చిరంజీవి,సురేష్,రాఘవ,మోహన్, లీలదర్, వీరామహిళా కవిత పాల్గొన్నారు

## ఘనంగా వినాయక చవితి వేడుకలు - మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు –**
శ్రీకాళహస్తి వైఎస్సార్సీపీ కార్యాలయంలో మరియు పట్టణంలోని దర్గా మిట్ట నందు బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గణనాథుడి తొలి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. విఘ్నేశ్వరుడికి హారతి ఇచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అదే విధంగా దర్గా మిట్టవద్ద చేసిన వేడుకలలో భక్తులకు అన్నదాన కార్యక్రమంలో కూడ పాల్గొన్నారు. ఈ వేడుకలలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉత్తరాజి శరవణ కుమార్, కంఠా ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, గోరా,పటాన్ ఫరీద్, ముద్దుమూడి రవి, మొగరాల గణేష్, నారాయణ, టైలర్ శ్రీను, గఫూర్,ఫజల్,జై కృష్ణారెడ్డి, జొన్నలగడ్డ రవి,సాయి,సుధీర్, అక్షయ్ సహా పార్టీ నేతలు హాజరయ్యారు.

## మోదుగులపాలెంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గురువారెడ్డికి ఘన స్వాగతం

**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు**
వినాయక చవితి సందర్భంగా ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయక స్వామి వద్ద రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోదుగులపాలెం గ్రామ యువకుల ఆహ్వానం మేరకు అక్కడ ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద కూడా ఆయన పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యువకులు గురువారెడ్డి గారిని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరామయ్య, నాగూర్ నాయుడు, మస్తాన్ నాయుడు, కిరణ్, మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్‌తో పాటు పలువురు యువత పాల్గొన్నారు.



# అక్రమాలపై ఆధారాలతోనే వార్తలు రాయాలి

- జర్నలిస్టులు మంచి భాష వాడాలి
- డిజిటల్ మీడియా ప్రజలకు చేరువైంది
- అక్రమ అరెస్టులు చేస్తే న్యాయపోరాటం చేస్తాం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు

**గాయత్రి వార్తలు**
డిజిటల్ మీడియా సమాజానికి మరింత దగ్గరగా ఉందని, జర్నలిజం నైతిక విలువలను కాపాడుకోవడంలో ప్రతి పాత్రికేయుడు కీలక పాత్ర పోషించాలని ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన డిజిటల్ మీడియా రక్షణ చట్టాలపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ అక్రమాలపై ఆధారాలు లేకుండా రాసే వార్తలు ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తాయి. జర్నలిస్టులు నిజానిజాలు నిర్ధారించుకొని, ఆధారాలతోనే వార్తలు అందించాలి అని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడమే కాకుండా, సమాజంలో పారదర్శకతను పెంచడం జర్నలిస్టుల ధర్మమని ఆయన గుర్తు చేశారు. "అక్రమ అరెస్టులు చేస్తే మేము న్యాయపోరాటానికి దిగుతాం. పత్రికా స్వేచ్ఛను ఎవరూ అణగదొక్కలేరు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. జర్నలిస్టులు మంచి భాష వాడాలి. వ్యక్తిగత దూషణలు చేయకుండా వాస్తవాలను ప్రామాణికంగా రాయడం ద్వారా సమాజంలో విశ్వాసం పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ మీడియా వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రతి వార్తలో బాధ్యతాయుత ధోరణి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు మాట్లాడుతూ, "రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయిలో ఉండి జర్నలిస్టులను అవమానించేలా బట్టలూడదీస్తా అని మాట్లాడడం చాలా దారుణం. మరొకసారి ఇలాంటి మాటలు వస్తే న్యాయపోరాటానికి సిద్ధమవుతాం" అని తీవ్రంగా హెచ్చరించారు. "ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన పాత్రికేయులను కించపరిచే వ్యాఖ్యలు చేయడం




అనాగరికం. జర్నలిస్టుల హక్కుల కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం" అని చెప్పారు. డిజిటల్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ ఆవిర్భావ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు అధ్యక్షులుగా నిర్మల హిట్ టీవీ ప్రధాన కార్యదర్శిగా మహేష్ తో పాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ అవగాహన సదస్సులో పలువురు జర్నలిస్టులు పాల్గొని డిజిటల్ మీడియా చట్టపరమైన రక్షణ, భవిష్యత్ సవాళ్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ పెద్దపురం నరసింహ, సెక్రెటరీ డాక్టర్ భరత్ కుమార్ శర్మ, టీజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, వైస్ ప్రెసిడెంట్ దాసన్న, రాష్ట్ర కార్యదర్శి బాపురావు, సిహెచ్ శ్రీనివాస్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రామకృష్ణ, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి, మహేష్, సిద్దగౌడ్, రచన, వసంత్, అభినవ్, గంగాధర్, అజిత్విధ, సిద్దిపేట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ చారి, గజ్వేల్ నియోజకవర్గం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు గుడాల చంద్రశేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఎల్లంరాజు, కోశాధికారి శ్రీను, కార్యవర్గ సభ్యులు బైరి ప్రభాకర్, మహేష్, భాను ప్రకాష్, శ్రీకాంత్, జిల్లా జర్నలిస్టులతో పాటు నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు...

**గాయత్రి వార్తలు**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ వినాయక చతుర్థి పండుగ శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజలంతా ఐకమత్యం, ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి దిశగా పయనిస్తూ ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం, సంతోషంగా జీవించేలా మన తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు



కోరారు. ఐక్యత, సౌభ్రాత్రుత్వం, సమగ్ర అభివృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలని ఈ వినాయక చవితి అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు ఈ పండుగ ప్రతీక అని, ప్రతి ఇంటి నుంచీ మొదలుకొని ప్రతి వీధి వీధి ఈ పండుగ ఆనందోత్సాహాలను పంచుతుందని అన్నారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి దారికొల్పే దేవుడని ప్రజలందరూ గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తెలిపారు.

# అటువంటి దేశాలే ప్రపంచ శక్తిగా ఉద్భవిస్తాయి: రాజ్‌నాథ్ సింగ్

భవిష్యత్తులో యుద్ధాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. కేవలం ఆయుధాలతో కాకుండా సైబర్ వార్, సాంకేతికత, మానవరహిత వైమానిక వాహనాలు, ఉపగ్రహ ఆధారిత నిఘా, ఆర్థిక వ్యవస్థ, దౌత్యం వంటి అనేక అంశాలను ఆయుధాలుగా ఉపయోగిస్తారన్నారు. అటువంటి విషయాల్లో ప్రావీణ్యం సంపాదించిన దేశాలే నిజమైన ప్రపంచశక్తిగా ఉద్భవిస్తాయన్నారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్లు మనల్ని మనం మార్చుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కాబట్టి ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రపంచ దేశాలు అన్ని సమయాల్లో సిద్ధంగా ఉండాలన్నారు. మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన రణ్-సంవాద్ 2025 కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రణ్(యుద్ధం), సంవాద్ (సంభాషణలు) పూర్తిగా వ్యతిరేకంగా



కనిపిస్తున్నప్పటికీ ఒకదానిపై ఒకటి ఆధారపడతాయని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. యుద్ధాన్ని నివారించాలంటే ద్వైపాక్షిక చర్చలు ముఖ్యమన్నారు. భారత్ ఎప్పుడూ యుద్ధాన్ని కోరుకునే దేశం కాదని.. ఎవరిపైనా దురాక్రమణకు పాల్పడదన్నారు. అయితే మనల్ని సవాలు చేసినవారికి తగిన గుణపాఠం చెప్తామన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ విషయాన్ని భారత్ ప్రపంచదేశాలకు తెలియజేసిందని తెలిపారు. మనం చేసే దాడులను ఉగ్రవాదులు పసిగట్టేందుకు వీలు లేకుండా చేసి.. దెబ్బకొట్టామన్నారు. ఈ ఆపరేషన్ సాంకేతిక ఆధారిత యుద్ధానికి అద్భుతమైన నిదర్శనమన్నారు.

**స్వదేశీ.. మన జీవనమంత్రం కావాలి**
మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా మన బలగాలను సిద్ధం చేసుకోవడం చాలా అవసరమని రక్షణమంత్రి పేర్కొన్నారు. దీనికోసం రుద్ర, శక్తిబాన్ రెజిమెంట్, దివ్యాస్త్ర బ్యాటరీ, డ్రోన్ ప్లాటూన్ వంటివాటి ఏర్పాటుకు మన సైన్యం చొరవ తీసుకుంటుందన్నారు. భారత నావికాదళాన్ని మరింత బలవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తాజాగా హిమగిరి, ఉదయగిరిలను ప్రారంభించడం ఈ చర్యల్లో భాగమేనని తెలిపారు. మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా స్వదేశీ ఆయుధాలు, క్షిపణుల తయారీని ప్రోత్సహిస్తుందన్నారు.

# సుంకాల వివాదం.. ఈ దశ తాత్కాలికమే: భారత్

అమెరికా- భారత్‌ల మధ్య సుంకాల వివాదం నెలకొంది. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు చేస్తున్న కారణంగా భారత్‌పై అగ్రరాజ్యం విధించిన అదనపు సుంకాలు నేటినుంచి అమల్లోకి వచ్చాయి. అయితే.. ఈ టారిఫ్‌ల సమస్య పరిష్కారానికి ఇరుదేశాల మధ్య సంప్రదింపులకు మార్గాలు తెరిచే ఉన్నాయని, ఈమేరకు ప్రయత్నాలు కొనసాగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ఎగుమతుల్లో వైవిధ్యతను లెక్కలోకి తీసుకుంటే.. సుంకాల ప్రభావం ఊహిస్తున్నంత తీవ్రస్థాయిలో ఉండకపోవచ్చని చెప్పాయి. ఎగుమతిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఇరుదేశాల మధ్య దీర్ఘకాలిక సంబంధాల్లో ఇదొక తాత్కాలిక దశ మాత్రమేనని పేర్కొన్నాయి.అమెరికా గతంలో భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అవి ఆగస్టు 7 నుంచే అమల్లోకి వచ్చాయి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 శాతం అదనపు టారిఫ్‌లను ప్రకటించారు. దీంతో మొత్తం సుంకాలు 50 శాతానికి పెరిగాయి. భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 9.30 గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చాయి. మన దేశం నుంచి ఎగుమతయ్యే 48 బిలియన్ డాలర్ల వాణిజ్యంపై ఇది ప్రభావం



చూపనుంది. భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. భారత్ నుంచి ఎగుమతయ్యే అతికొద్ది వస్తువులకే ఈ అధిక సుంకాల నుంచి మినహాయింపు ఉంది.



## 'పరమ్ సుందరి' వర్సెస్ 'చెన్నై ఎక్స్‌ప్రెస్'.. జాన్వీ కపూర్ ఏమన్నారంటే!

జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి' . సెప్టెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ట్రైలర్ విడుదలైనప్పటి నుంచి నెట్టింట ట్రోల్స్ మొదలయ్యాయి. ఇప్పటికే తనపై వచ్చిన ట్రోల్స్‌కు జాన్వీ సమాధానమిచ్చారు. తాజాగా ఈ సినిమాను చెన్నై ఎక్స్‌ప్రెస్‌తో పోలుస్తూ కొన్ని పోస్ట్‌లు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ముఖ్యంగా సిద్ధార్థ్, జాన్వీల పోస్టర్ చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో షారుక్, దీపికలను కాపీ చేసినట్లు ఉందని, దీని ట్రైలర్ కూడా అలానే ఉందంటూ విమర్శలు మొదలయ్యాయి. వీటిపై జాన్వీ ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. ఆ సినిమాతో పోల్చడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు."నాకు చెన్నై ఎక్స్‌ప్రెస్ అంటే చాలా ఇష్టం. దానితో మా సినిమాను పోలుస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఆ విమర్శలను ప్రశంసలుగా తీసుకుంటున్నా. ఆ చిత్రం పదేళ్ల క్రితం విడుదలైంది. 'పరమ్ సుందరి'కి, ఆ సినిమాకు పోలిక ఉండదు. అది ఓ ఐకానిక్ సినిమా. దీపికా అందులో తమిళియన్‌గా కనిపించింది. నేను ఇందులో సగం తమిళియన్, సగం మలయాళీగా నటించాను. కేరళ అమ్మాయిగా అలరిస్తాను. దక్షిణాదికి చెందిన వారందరినీ కలిపి చూడలేం కదా.. అలానే ఈ సినిమాకు కూడా దేనితోనూ పోలిక ఉండదు. అయినా ప్రేక్షకులు దీన్ని అంత గొప్ప చిత్రంతో పోలుస్తున్నందుకు గౌరవంగా ఉంది" అని తెలిపారు.ఇక ఇటీవల తనపై వచ్చిన ట్రోల్స్‌కు కూడా జాన్వీ సమాధానమిచ్చిన విషయం తెలిసిందే. కేరళ బ్యాక్‌డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అనే విమర్శలు ఎదురవగా.. అవును నేను మలయాళ అమ్మాయిని కాదు. మా అమ్మ (శ్రీదేవి) కూడా మలయాళీ కాదు. కానీ, కేరళ సంస్కృతిపై నేనెప్పుడూ ఆసక్తి చూపిస్తా. ముఖ్యంగా మలయాళ సినిమాలకు నేను అభిమానిని" అని తెలిపారు. కేరళ యువతి, ఢిల్లీ యువకుడి ప్రేమకథే ఈ 'పరమ్ సుందరి'. సిద్ధార్థ్ మల్హోత్రా హీరో. సుందరి దామోదరం పిళ్లైగా జాన్వీ, పరమ్ సచ్‌దేవ్‌గా సిద్ధార్థ్ నటించారు. తుషార్ జలోటా దర్శకత్వం వహించారు.

# ఘాటీ ప్రమోషన్స్‌కు అనుష్క దూరం..



అనుష్క ప్రధాన పాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ఘాటీ సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మాత రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అలాగే దీని ప్రమోషన్స్‌కు అనుష్క దూరంగా ఉంటున్నట్లు వెల్లడించారు. "ప్రాజెక్ట్ ప్రారంభించినప్పుడే అనుష్క ప్రమోషన్స్‌కు అందుబాటులో ఉండరని చెప్పారు. అది ఆమె వ్యక్తిగత ఎంపిక. మేం దాన్ని గౌరవించాలి. ప్రీ రిలీజ్ వేడుకకు కూడా హాజరుకాకపోవచ్చు. అనుష్క లాంటి నటి మాత్రమే ఇంత గొప్ప పాత్ర పోషించగలరు. శీలా పాత్రలో ఆమె జీవించింది. ఆ పాత్రలో అనుష్కను తప్ప మరెవరినీ మనం ఊహించలేం. ఆమెకు ప్రేక్షకులను థియేటర్లకు తీసుకువచ్చే సామర్థ్యం ఉందని మేం నమ్ముతున్నాం. ఈ సినిమా షూటింగ్ మొత్తం ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో చిత్రీకరించాం. ఒకవేళ తెలుగు రాష్ట్రాల్లో షూటింగ్ చేసి ఉంటే జనాలను అదుపు చేయడం కష్టమయ్యేది. ఒడిశాలోని ఒక చిన్న పల్లెటూరిలో చేస్తున్నప్పుడే తెల్లవారుజామున కూడా అనుష్కను చూడడానికి దాదాపు 1000 మంది వచ్చారు. ఒకసారి లాఠీఛార్జి కూడా జరిగింది" అని తెలిపారు.ఆంధ్రా - ఒడిశా సరిహద్దులో జరిగే కథ ఇది. అనుష్క, విక్రమ్ ప్రభు గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటీలుగా నటించారు. వాళ్లు తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటుకు సిద్ధపడినప్పుడు ఏం జరిగింది? వాళ్లకు ఎదురైన సవాళ్లేంటి? అనే కథాంశంతో దీన్ని రూపొందించారు.

# సంతృప్తినిచ్చిన చిత్రం... 'సుందరకాండ'



"చాలా సినిమాలు చేశా. సినిమా పూర్తయిన ప్రతిసారీ ఇంకా ఏదో చేయాలనే అభిప్రాయం కలిగేది. కానీ 'సుందరకాండ' విషయంలో మాత్రం పూర్తి సంతృప్తితో ఉన్నా" అన్నారు నారా రోహిత్. ఆయన హీరోగా వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమే 'సుందరకాండ'. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘాని కథానాయికలు. సంతోశ్ చిన్నపొల్ల, గౌతమ్‌రెడ్డి, రాకేశ్ మహంకాళి నిర్మిస్తున్నారు. నేడు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో విడుదలకి ముందస్తు వేడుకని నిర్వహించారు. ఈ వేడుకకి ముఖ్య అతిథిగా హాజరైన హీరో మంచు మనోజ్ మాట్లాడుతూ "నారా రోహిత్ మొదట్నుంచీ విభిన్నమైన కథల్ని ఎంచుకుంటున్నాడు. తను సొంతంగా ఈ స్థాయికి చేరుకున్నాడంటే కారణం అదే" అన్నారు. నారా రోహిత్ మాట్లాడుతూ "అందరూ వినాయక చవితిని చేసుకున్న తర్వాత కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఈ సినిమాని చూడండి. కచ్చితంగా ఆస్వాదిస్తార"ని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్.ఎస్.రాజుతోపాటు నారా రోహిత్ కాబోయే భార్య సిరి పాల్గొన్నారు.



## హర హర శంకర

రమణ్, వర్ష విశ్వనాథ్ జంటగా రామచంద్ర వట్టికూటి తెరకెక్కిస్తోన్న చిత్రం 'మటన్ సూప్'. విట్‌నెస్ ది రియల్ క్రైమ్స్... అనేది ఉపశీర్షిక. మల్లికార్జున ఎలికా (గోపాల్) అరుణ్‌చంద్ర వట్టికూటి, రామకృష్ణ సనపల నిర్మాతలు. ఈ చిత్రంలోని హర హర శంకర... అంటూ సాగే పాటని మంగళవారం హైదరాబాద్‌లో ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి విడుదల చేశారు.

# రెండు సినిమాలు వాయిదా

ఇటీవల సినీ కార్మికులు వేతనాలు పెంపు కోరుతూ కొన్ని రోజులు ఆందోళన బాట పట్టడంతో ఆ ప్రభావం సినిమా విడుదలలపై పడింది.



దీంతో 'మాస్ జాతర', 'మిరాయ్' చిత్రాలు అనుకున్న సమయానికి రాలేకపోతున్నాయి. రవితేజ హీరోగా నటించిన 'మాస్ జాతర' వాయిదా పడింది. త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు. సెప్టెంబరు 5కు రావాల్సిన తేజ సజ్జా హీరోగా నటించిన 'మిరాయ్'.. అదే నెల 12న రానుంది.



# డైరెక్టర్‌గా రవి మోహన్.. హీరోగా ఆ కమెడియన్



పలువురు హీరోలు ఇప్పటికే దర్శకులుగా సత్తా చాటారు. ఈ జాబితాలోకి చేరేందుకు కోలీవుడ్ నటుడు రవి మోహన్ (జయం రవి) సిద్ధమవుతున్నారు. కమెడియన్ యోగిబాబు హీరోగా ఆయన సినిమా తెరకెక్కించనున్నారని గతంలో ప్రచారం జరిగింది. రవి తాజాగా దానిపై స్పందిస్తూ తన నిర్మాణ సంస్థ 'రవి మోహన్ స్టూడియోస్' ప్రారంభోత్సవంలో స్పష్టత ఇచ్చారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతోనే నిర్మాణ సంస్థ నెలకొల్పానని, ఓటీటీ ప్రాజెక్టులూ నిర్మిస్తానని తెలిపారు. యోగిబాబుతో తాను రూపొందించనున్న 'ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్' తన ప్రొడక్షన్ హౌస్‌కి రెండో చిత్రమని చెప్పారు. ఈ నిర్మాణ సంస్థ లాంచ్ ఈవెంట్‌లో హీరోలు కార్తి, శివ కార్తికేయన్ తదితరులు సందడి చేశారు.

**ఆ ఉద్దేశం లేదు..: కార్తి**

కార్తి మాట్లాడుతూ.. తాను రవి మోహన్‌తో కలిసి నటించనున్నట్టు తెలిపారు. రవి చెప్పిన కథ బాగా నచ్చిందని, దానిని ఆయనే తెరకెక్కిస్తాడని చెప్పారు. సినిమా నిర్మాణంలో ఉన్న కష్టాలేంటో తనకు తెలుసని, అందుకే ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించే ఉద్దేశం లేదని సరదాగా పేర్కొన్నారు. ఆ విషయంలో రజనీకాంత్ ఇచ్చిన సలహా గుర్తుచేసుకున్నారు.

**అలా రవి నా జూనియర్: శివ కార్తికేయన్**

"నాకు నటన కన్నా సినిమాలు నిర్మించడంలోనే ఎక్కువ ఆనందం. రవి మోహన్.. నిర్మాతగా నేను మీకు సీనియర్‌ని. ఎక్కువ చిత్రాలు నిర్మించండి" అని శివ కార్తికేయన్ విజ్ఞప్తి చేశారు. వీరిద్దరు కలిసి 'పరాశక్తి' సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది జనవరిలో విడుదలయ్యే అవకాశాలున్నాయి.

# ఇది కలా.. నిజమా? నన్ను నేను గిల్లి చూసుకుంటున్నా..

## - మాళవిక మోహనన్



దర్శకుడు సత్యన్ అంతికాడ్, మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ లాంటి లెజెండ్స్‌తో కలిసి పనిచేసే అవకాశం వస్తుందని తాను ఊహించలేదని మాళవిక మోహనన్ సంతోషం వ్యక్తం చేసింది. మోహన్‌లాల్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'హృదయపూర్వం' . సంగీత్ ప్రతాప్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 28న మలయాళంలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మాళవిక 'హృదయపూర్వం' మూవీకి పనిచేయడంపై సంతోషం వ్యక్తం చేసింది. అంతేకాదు, ఈ ఏడాది తనకెంతో ప్రత్యేకమని చెప్పింది."ఇద్దరు లెజెండ్స్‌తో కలిసి పనిచేశానా? అని ఇప్పటికీ నన్ను నేను గిల్లి చూసుకుంటున్నా. వారిద్దరూ ఊహాలకందని వ్యక్తులు. డెస్టినీ అంటే ఇదేనేమో. మిమ్మల్ని చిరునవ్వులతో ముంచెత్తడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఇందులో నేను హరిత అనే మోడ్రన్ గర్ల్‌గా నటిస్తున్నా. ఈ పాత్రకు నేను చాలా కనెక్టయ్యా. జీవితంలో ఏం చేయాలనుకుంటే అది చేసే అమ్మాయిగా కనిపిస్తా. ఇప్పుడు నేను చెబుతున్నదాని కంటే డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ తెరపై చూస్తారు" అని మాళవిక చెప్పుకొచ్చింది.ఇక ఈ ఏడాది తనకెంతో ప్రత్యేకమని చెబుతూ సంతోషం వ్యక్తం చేసింది. మూడు ఇండస్ట్రీల నుంచి మూడు అద్భుతమైన సినిమాలతో ప్రేక్షకులను పలకరించనున్నట్లు పేర్కొంది. "ఆగస్టు 28న 'హృదయపూర్వం' రానుంది. కార్తితో కలిసి నటించిన 'సర్దార్2' షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నారు. ఇక తెలుగులో నా మొదటి చిత్రం 'ది రాజాసాబ్'. ప్రభాస్‌తో కలిసి చేస్తున్న ఈ మూవీ ఈ డిసెంబరులో విడుదల కానుంది. ఈ సినిమాల కోసం నేనెంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా" అంటూ చిరునవ్వులు చిందించింది. 'ది రాజాసాబ్' మూవీ మారుతీ దర్శకత్వంలో రూపొందుతోంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను పెంచాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ప్రభాస్ కూడా ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారు. ఆయనపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి.

# పండగ వినోదాలు..

## కొత్త సినిమా స్పెషల్స్ చూశారా!

వినాయక చవితి వేడుకలు సంబరంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని సినీ పరిశ్రమలోనూ హంగామా నెలకొంది. అగ్రతారలు పండగ శుభాకాంక్షలు చెప్పగా.. మరికొందరు వారి ప్రాజెక్ట్‌ల కొత్త పోస్టర్లతో ఫ్యాన్స్‌లో జోష్ నింపుతున్నారు. ఓజీ మెలోడీ పాటతో పవన్ పలకరించారు. 'మన శంకరవరప్రసాద్‌గారు' పోస్టర్‌తో చిరంజీవి సంప్రదాయంగా కనిపించి ఆకట్టుకోగా.. ఎన్నోఏళ్ల తర్వాత 'దక్ష'గా రానున్నట్లు మంచు లక్ష్మి తెలిపారు. దీని టీజర్‌ను విడుదల చేశారు. మరి పండగ సందర్భంగా విడుదలైన సినిమా స్పెషల్ పోస్టర్లు, వీడియోలు చూసేయండి..